
క్లుప్తంగా

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు

మిర్యాలగూడ : బీసీ గర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని మండల కాంగ్రెస్ నాయకుడు గుండు నరేందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఎస్‌కె.జిందా, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయిలు అన్నారు. సోమవారం వారు స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా గెలిచి మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తూ పార్టీ నాయకులను విమర్శించడం సరికాదన్నారు. బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


నూనె వెంకన్న

మిర్యాలగూడ అర్బన్ : ఇంటినుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హనుమాన్‌పేటలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన నూనె వెంకన్న(40) వారం రోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట లోని తన అక్క ఇంటికి వచ్చాడు. తిరిగి గత నెల 31న తన సొంత గ్రామానికి వెళ్తున్నానని చెప్పి తిరిగి రాకుండా ఎటో వెళ్లిపోయాడు. తెలిసిన వ్యక్తులు, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించక పోవడంతో ఆయన భార్య కల్పన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అతడి ఆచూకీ తెలిసిన వారు సెల్: 8712670150, 9966498185 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్‌ఐ కోరారు.

హక్కుల కోసం పోరాడిన నేత మల్లారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థుల హక్కుల పోరాడిని నేత మన్నెం మల్లారెడ్డి అని ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు రేపాల పురుషోత్తం, అశోక్ రెడ్డి, గుడూరు శ్రీనివాస్‌రావులు అన్నారు. సోమవారం స్థానిక కేఎల్ఎన్ జూనియర్ బాలుర కళాశాలలో ఏబీవీపీ నేత మల్లారెడ్డి వర్ధంతిని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏబీవీపీ జాయింట్ సెక్రటరీ కీర్తి, ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరీ, టౌన్ ఖేల్ కన్వీనర్ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ వంశీ, శివ ఉన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

వేములపల్లి(మాడుగులపల్లి) : డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మాడుగులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పుల్లెంల శ్రీకర్, నాగయ్య, విష్ణు, శ్రీను, రవి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు


అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

పెద్దవూర : పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచ్‌లు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం పోలీసులు మండలంలోని మాజీ సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు కూన్‌రెడ్డి మల్లారెడ్డి, రావుల శ్రీను, బాణావత్ శంకర్‌నాయక్, సంజీవరెడ్డి, చీనానాయక్, వెంకటేశ్వర్లు, నరేష్, రామాంజి, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే బీసీలకు గుర్తింపు


సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న చంద్రశేఖర్, నాయకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు తగిన గుర్తింపు లభిస్తుందని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించడాన్ని హర్షిస్తూ సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాటాడారు. సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి యాదవుల ఆత్మాభిమానాన్ని చురుకొందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బద్దెల వెంకన్న, సురిగె చిన లింగయ్య, బత్తుల సత్యనారాయణ, రవి శంకర్, నాగరాజు, రామకృష్ణ, నరేష్, పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి


హాలియా : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ ప్రదీప్‌రెడ్డి


పెద్దవూర : శిక్షణకు హాజరైన ఎన్యూమరేటర్లు

హాలియా : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సర్వే విషయంపై సోమవారం హాలియా పట్టణంలోని రైతు వేదికలో టీచర్లు, ఆర్పీలకు నిర్వహించిన ఒక రోజు శిక్షణను ఆమె పర్యవేక్షించి మాట్లాడారు. ప్రతి ఎన్యూమరేటర్ వద్ద ఎన్యూమరేషన్ మ్యాపు, స్టిక్కర్, ఇళ్ల జాబితా ఉండాలన్నారు. ప్రతి ఇంటిలో నివాసం ఉంటున్న కుటుంబ సభ్యులందరీ వివరాలు సమగ్రంగా సేకరించాలని కోరారు. ప్రొఫార్మాలు పొందుపర్చిన అన్ని వివరాలు తీసుకోవాలని, ఎక్కడా తప్పులకు ఆస్కారం ఉండొద్దన్నారు. సర్వే నిర్వహించే ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డీఈఓ భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, ఉపాధ్యాయులు, ఆర్పీలు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరు సహకరించాలని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా, నిర్మాణాత్మకంగా చేపడుతున్న సర్వేకు మొదటి ఫేజ్ 6-9 తేదీ వరకు ఎన్యూమరేటర్లు వారివారి పరిధిలోని ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి స్టిక్కరింగ్ చేస్తారన్నారు. రెండో దశలో 10వ తేదీ నుంచి కుటుంబం వారీగా వివరాలను నమోదు చేస్తారన్నారు. ఎన్యూమరేటర్లు నమోదు చేసిన వివరాలను వెంటనే కంప్యూటర్లలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ చివరి వరకు లేదా డిసెంబర్ మొదటి వారంలోగా సర్వేను పూర్తి చేసేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి పత్యానాయక్ అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్‌లాల్, ఎంపీడీవో మూర్తి, ఎంఈవో బాలాజీనాయక్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఎంపీఎస్‌వో సునీతరెడ్డి తదితరులు ఉన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

పెద్దవూర: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటికి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ సరోజ పావని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇంటింటి సర్వేపై నిర్వహించిన ఒకరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్వే ఫారంలో ఉన్న ప్రతి అంశాన్ని తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఉదయం పాఠశాల విధులకు హాజరై మధ్యాహ్న సమయంలో మాత్రం ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి కుటుంబ సర్వే చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానె ఉమాదేవి, ఏఓ సందీప్, మండల పశువైద్యాధికారి నులక నాగార్జున్ రెడ్డి, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం సర్వే చేపట్టాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ నిబంధనలు అనుసరిస్తూ సర్వేను చేపట్టాలని డీఆర్‌డీఏ అడిషినల్ పీడీ, మండల ప్రత్యేక అధికారి శారద అన్నారు. ఈనెల ఆరో తేదీ నుంచి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించిన ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వర్, మాస్టర్ ట్రైనర్, మిషన్ భగీరథ ఏఈ ప్రదీప్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, ఎంపీవో బిక్షంరాజు, ఏపీఎం నర్సింహా పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. సోమవారం గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుల గణన సర్వేపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వహించాలన్నారు. నిర్దేశించిన సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుహాసిని, ఎంఈఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

- ఎంపీ రఘువీర్‌రెడ్డి


పాలకవర్గ సభ్యులకు నియామకపత్రం అందిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కొలువైన బంగారు మైసమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలయ నూతన పాలకమండలి సభ్యులతో ఎంపీ, రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలు కలిసి ప్రమాణ స్వీకారం చేయించి నియామకపత్రాలు అందజేశారు. కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకోవడానికి మండలం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు వందలాది సంఖ్యలో వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కల్యాణ మండపం, వసతిగృహాల ఏర్పాటుతోపాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తామన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బంగారు మైసమ్మ తల్లి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమన్నారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరిన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం దేవాలయ నూతన చైర్మన్ ధీరావత్ దస్రునాయక్‌తోపాటు 14 మంది సభ్యులు జాను, అమ్మ, చినసైదులు, లక్ష్మమ్మ, భోజ్యా, మంగ్తా, సుధాకర్, బాలు, బహదూర్, కిషన్, సైదానాయక్‌లతోపాటు ఎక్స్ అఫిషియో మెంబర్ మాలునాయక్‌లు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీ రఘువీర్‌రెడ్డిని, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, మండల అధ్యక్షుడు శ్రీను, నాయకులు శ్రీనివాస్, రామలింగయ్య, మాజీ సర్పంచ్ జనార్ధన్, లింగానాయక్, నెహ్రూ, పాచ్యానాయక్, వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ మెడికల్ యూనిట్ సేవలు ప్రారంభం


పెద్దవూర : మొబైల్ మెడికల్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

పెద్దవూర : ప్రధాన మంత్రి జన్మాన్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్(ఎంఎంయూ) సేవలను మండల కేంద్రంలో డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిని సందర్శించి వైద్యసిబ్బంది హాజరు పట్టి, ఓపీ వివరాలు, మెడిసిన్ రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ఎంఎంయూ వాహనం ద్వారా గిరిజన తండాలలో తిరుగుతూ బీపీ, షుగర్, టీబీ, క్షయ వంటి ఆరోగ్య పరీక్షలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ వాహనం నెలలో ఒకసారి సెలెక్ట్ చేసిన గ్రామానికి వెళ్లి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రతిరోజు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి, మండల వైద్యాధికారి నగేష్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఐకేపీలను సద్వినియోగం చేసుకోవాలి


వేములపల్లి : చిరుమర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

వేములపల్లి (మాడుగులపల్లి) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి, పాములపాడు, ఆగామోత్కూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 ధరతోపాటు క్వింటాకు రూ.500 బోనస్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలస్వామి, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, డీపీఎం మోహన్‌రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, సీసీలు నాగయ్య, సైదులు, సంఘబంధ సభ్యులు మణెమ్మ, ఎల్లమ్మ, సంధ్య, వీఓఏ పావని, సైదులు, రేణుక, సభ్యులు హమాలీలు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్ర పరిశీలన

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని పెండ్లిపాకల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందన రైతులు వడ్లను కవర్లతో కప్పి ఉంచాలని, వడ్ల తేమ 17శాతం లోపు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాల్‌కు 2,320 అని సన్నాలకు ప్రభుత్వం అదనంగా రూ.500 బోనస్‌గా చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సీఈఓ తిరుపతికి పలు సూచనలు చేశారు. ఆర్డీఓ వెంట కొండమల్లేపల్లి డీటీసీఎస్‌ఓ శ్రీనివాస్‌గౌడ్, ఏఓ జానకిరాములు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హాలియా : అనుమల మండలంలోని యాచారం గ్రామంలో రైతు స్వయం కృషి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఫార్మర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఓ సరిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చెదురుబెల్లి రాములు, ఎఫ్‌పీఓ డైరెక్టర్లు కాసాని జానయ్య, ఎండీ రహీం, సీఈఓ ఎం.నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

'సాక్షి స్పెల్ బీ' పరీక్షకు విశేష స్పందన


పరీక్ష రాస్తున్న వర్డ్ అండ్ డీడ్ విద్యార్థులు


లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ : పట్టణంలోని శాంతినగర్‌లో వర్డ్ అండ్ డీడ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు సాక్షి స్పెల్‌బీ కాంటెస్ట్ ప్రిలిమినరీ పరీక్షలు పూర్తి చేసుకున్నారు. కేటగిరి 1నుంచి 8మంది విద్యార్థులు, కేటగిరి 2నుంచి పది మంది విద్యార్థులు, కేటగిరి 3నుంచి ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ ఎండీ.కలీమ్ తెలిపారు. స్పెల్ బీ కాంటెస్ట్ ఆంగ్ల పదాలను దోషాలు లేకుండా పలకడం, పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నత విద్యను అధిరోహించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హబీబా, నస్రీన్ పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో సోమవారంత సాక్షి స్పెల్ బీ కాంటెస్ట్ ప్రిలిమినరి పరీక్షలు నిర్వహించినట్లు ఆ పాఠశాల చైర్మన్ కెకె. జయరాజన్ తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారని అన్నారు. మొదటి, రెండవ, మూడవ కేటగిరి ఇలా దశలవారీగా పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజయ్, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక


ప్రేమ్‌కుమార్


శ్రీకాంత్

నాగార్జునసాగర్ : స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల విద్యాలయం విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. స్కూల్‌గేమ్‌ఫెడరేషన్ ఆధ్వర్యంలో 4వతేదీ నుంచి సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడలు భువనగిరిలో నిర్వహించారు. దీనిలో ఎస్జీఫ్ అండర్-17 విభాగంలో పరుగు పందెంలో ప్రేమ్‌కుమార్ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. శ్రీకాంత్ హైజంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఖోఖో విభాగంలో అనిల్ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

కబడ్డీ పోటీలకు ...


ఇస్లావత్ మౌనిక

డిండి : అండర్-14 విభాగంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనపరిచిన మండల పరిధిలోని చెర్కుపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఇస్లావత్ మౌనిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ గోప్యానాయక్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపధ్యాయులు మౌనికను అభినందించి సన్మానించారు.

పురాతన భక్తాంజనేయస్వామి విగ్రహం లభ్యం


నల్లగొండ రోడ్డులో బయటపడిన పురాతన భక్తాంజనేయస్వామి విగ్రహం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నల్లగొండ రోడ్డులోని సీతారాంపురం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి సమీపంలో సోమవారం రాళ్ల కోసం తవ్వకాలు జరపగా పురాతన భక్తాంజనేయ స్వామి విగ్రహం బయటపడింది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని సౌజన్య లాడ్జి సమీపంలో బైక్ పంక్చర్లు చేస్తూ జీవనం సాగిస్తున్న ఎస్‌కే.అజీజ్ తాను కూర్చునేందుకు మెట్ల కోసం రాళ్లు అవసరం ఉండడంతో విద్యుత్ స్తంభం పక్కనే ఉన్న రెండు రాళ్లను తవ్వుతుండగా పురాతన భక్తాంజనేయస్వామి విగ్రహం కనబడింది. ఈ విషయం స్థానికులకు తెలియడం.. పక్కనే సీతారామచంద్రస్వామి ఆలయం ఉండడంతో మహిళలు, అయ్యప్ప, ఆంజనేయస్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలను నిర్వహించిన వారిలో జంజిరాల నాగరాజు, మందుల కిశోర్, విజయ్‌కుమార్, పున్నా రమేష్, బంటు పృధ్వీ, బంటు శివ, బంటు ఆనంద్, బంటు గిరి, బంటు వెంకటేశ్వర్లు, నాగమ్మ, జయలక్ష్మి, పద్మ, జయరాజు, జయమ్మ, రవి, అనుముల యాదగిరి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలని వినతి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : సంక్షేమ హాస్టళ్లలో పెరిగిన మెస్ చార్జీలకు అనుగుణంగా మెనూ పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్‌లు అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గతంలో మెస్‌చార్జీలు తక్కువగా ఉండడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేది కాదని, ప్రస్తుతం ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచినందున వాటికి అనుగుణంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూమాన్, మణినాయక్, అనిల్, సాయి, సూర్య పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లను అరికట్టాలి

హాలియా : వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అక్రమ డిప్యూటేషన్లను వెంటనే అరికట్టాలని ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ డిప్యూటేషన్లను నిలిపివేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం నాయకులు హాలియా పట్టణంలోని డిప్యూటీ తహసీల్దార్ వై రఘుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు గోపి, శివరాం, వరప్రసాద్, సాయి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

పెద్దఅడిశర్లపల్లి : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని పెద్దఅడిశర్లపల్లి ఎంఈఓ వెంకటయ్య, గుడిపల్లి ఎంఈఓ శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఎస్‌ఓ సరలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలు సర్వసాధారణమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షకార్యదర్శులు మూనా, అనీల్‌కుమార్, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్ పాల్గొన్నారు.


ఎస్‌ఓ సరళను సన్మానిస్తున్న ఎంఈఓలు

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ


దేవరకొండ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

దేవరకొండ : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా ప్రధనకార్యదర్శి రఫెల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సైన్స్‌పై అభిరుచి పెంపొందించుకోవాలని, ప్రశ్నించే తత్వం పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సయ్యద్, వెంకట్ రెడ్డి, వినోద, దామోదర్, సతీష్, సత్యనారాయణ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

డిండి : ఈనెల 7వ తేది నుంచి ప్రారంభమయ్యే చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఉపాధ్యాయులు సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 8, 9, 10 తరగుతలకు సంబంధించి సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం సమకాలిక శాస్త్ర సాంకేతిక అంశాలపై టెస్ట్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజాన వేదిక నాయకులు యాదయ్య, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు నిజమైన త్యాగధనులు



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : కమ్యూనిస్టులు నిజమైన త్యాగధనులని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల 8వ మహాసభలో ఆయన మాట్లాడారు. ఏనాడూ పదవుల కోసం ఆశపడకుండా ప్రజా సమస్య పరిష్కారమే ఎజెండాగా సీపీఎం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గ్రామస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, వినోద్‌నాయక్, ఎర్రనాయక్, దయానంద్, ఖాజా మోయినొద్దిన్, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి, అంజాద్, అయూబ్, పాపానాయక్, కోటిరెడ్డి, పాక గోపి, దుర్గయ్య, సుబాని, మట్టయ్య, వెంకటయ్య, శ్రీను, విజయ్, శ్రీహరి, అంజయ్య, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం అవంతిపురంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ ఫొటో గ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య కుటుంబానికి ఫొటో గ్రాఫర్లు రూ.26,600లను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్లు పురం జానయ్య, నాగరాజు, కొత్తపల్లి సైదులు, ఈశ్వర్, చందు, వీరు, సైదులు తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన పొడిశెట్టి నాగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం 1990-91 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు ఆయన కుటుంబానికి రూ.50వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. నాగయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ముందుగా నాగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సైదులు, మంద సైదులు, లక్ష్మణ్, శ్రీనివాస్, సైదులు, ఎండీ షఫీ, వెంకన్న, బుచ్చిరెడ్డి, ఆనంద్‌బాబు, గురువయ్య, శ్రీనివాస్, శేఖర్, వెంకటయ్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు గురుకులం విద్యార్థినులు


ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : మండల పరిధిలోని ఎస్టీ గురుకులం పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు పీడీ సునీత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగా పోటీల్లో అండర్-17 విభాగంలో విద్యార్థినులు గాయత్రి, దీపిక, హరిణి, అండర్-19 విభాగంలో అనూష, అనసూయలు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 6,7 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.